విశ్వశాంతి పిక్చర్స్

1962



స్త్రీజీవితం

నిర్మాత: U. విశ్వేశ్వరరావు... దర్శకత్వం: R.S. మణి

స్త్రీ జీవితం

—: కథా సంగ్రహం :—

బిడ్డల పరువుప్రతిష్టలే తల్లికి మురిపెం – అలా కానినాడు ఆమె జీవితమే నరకం. తనుపస్తులుండైనా జీవిస్తుందిగాని, బిడ్డలకు చెడ్డపేరు వస్తే ఏతల్లీ సహించలేదు. ..మరణమే శరణ్యమనుకుంటుంది శంకర్ తనముసలితల్లికి ఒకే ఒక గారాలబిడ్డ. తండ్రిలేదు. తండ్రిసంపాదించి యిచ్చింది చిల్లుకానీ లేకపోయినా, తండ్రికున్న అలవాటుమాత్రం అక్షరాలా అబ్బింది త్రాగుడు ... తల్లికదేబాధ. వాడు సంపాదించాలనిగాని, సంపాదించి తనకేదో కనకాభిషేకం చేస్తాడనిగాని ఆమె ఆశపడటంలేదు. తనుకళ్ళు మూసేముందు పదిమందిలో బిడ్డకు మంచిపేరు రావాలని ఆశ ... శంకర్‌కూడా చాలాబుద్ధిమంతుడు, అమ్మంటే అమితభయం. అంతులేని ప్రేమ. కానీ, ఏంచేస్తాడు. పాడుఅలవాటుకు దూరం కాలేకపోతున్నాడు. ఆవూరిలో అతని మేనమామ బిడ్డలు జగన్నాథం–పార్వతి వుంటున్నారు. పార్వతికి బావ శంకర్ అంటే చాలా చనువు. అత్తయ్యంటే ఎంతో ప్రేమ. చీటికిమాటికి అత్తయ్యదగ్గర కొస్తుంది. శంకర్‌కి పార్వతికి పెళ్లిచేయాలని ఆ ముసలితల్లికి ఎంతో ఆశ. ఎక్కడలేని సంబరం. కానీ, ఏంచేస్తుంది. ఆరోజు రావాలిగా! ఎంతమేనమామ కొడుకైనా జగన్నాథం మాత్రం ఆముసలి మేనత్త చాలుకే రాడు. గయ్యాళిపెళ్లాం కామాక్షికి జడిసి బ్రతుకుతున్న ఘటం. కామాక్షి ఏదంటే అది ... అంతే అన్నకే ఆయింట్లో స్వేచ్ఛలేనప్పుడు ఇంకా తనకెక్కడనుంచొస్తుంది. అందుచేత పార్వతి అడుగడుక్కి అత్తయ్యదగ్గర కొస్తుంది. శంకర్ త్రాగుబోతని అత్తయ్యపడే బాధచూచి శంకర్‌ని అనేకసార్లు మందలిస్తుంది పార్వతి. శంకర్ పార్వతులకు ఒకరిమీద ఒకరికున్న అనురాగాలు ... ఆచనువు ఏమేనత్త మేనమామ బిడ్డలకుకూడా వుండవనిపిస్తుంది ... మందలిస్తుంది. బావను బాధపెట్టానే అని మదన పడుతుంది త్రాగుబోతుతో తిరుగుతోందని ఒదినతిట్టే తిట్లు వినలేం ... అన్న జగన్నాథం చెల్లెల్ని ఓదార్చలేదు, పెళ్లాన్ని మందలించలేదు. పార్వతికి ఆయింట్లో సానుభూతి చూపేవాళ్ళు ఎవరైనా వున్నారా అంటే, అది పుష్ప ... అన్నకూతురు ఇద్దరిదీ యించుమించు ఒకే

వయస్సు. ఒంటరిగా వున్నప్పుడూ పారుని ఓదార్చుతుంది పుష్ప. తనకేబట్టలు కొన్నా, ఏనగలు చేయించినా అవన్నీ పారూకి వుండాలి అంటుంది. లేకపోతే తనూ పెట్టుకోనంటుంది. అదృష్ట వశాత్తు ఆ గయ్యాళి కామాక్షమ్మకు లాటరీలో లక్షరూపాయలు వచ్చాయ్ దాంతో యింకచూడండి, కన్నూమిన్నూ తెలియలా. చుట్టాలేదు పక్కాల్లేదు. మంచీచెడూలేదు. ఒకటే నోరుపారేసుకోటం. పెద్దమేడ ఒకటి కొని, హడావుడిగా అట్టహాసంగా గృహప్రవేశం జరిపించింది గృహప్రవేశ సమయంలో బావనూ - అత్తయ్యనూ పిలవడంలేదని పారూ చాలా బాధపడింది వాళ్ళను లేని వాళ్ళనేగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఏడ్చింది. అన్న జగన్నాథం చాటుగా శంకర్‌ని మాత్రం పిలిపించాడు చెల్లెలితో. అయినా శంకర్ రాలేదు ఇది యిలావుండగా శంకర్ ప్రతిరోజూ తల్లికి ఎన్నో వాగ్దానాలు చేయటం తప్పటం జరుగుతుంది. తల్లి మంచంపట్టింది. శంకర్ మందుతీసుకొస్తానని పోయి త్రాగొస్తాడు పార్వతికి పట్టలేనికోపం వచ్చింది హద్దులుమీరి మందలించింది. త్రాగుబోతుని నిస్సాలో మందలించినందువల్ల వచ్చేన లాభం ఏముంది ఎలాగైనా బావతో త్రాగుడు మానిపిస్తానని అత్తయ్యకు హామీ యిస్తుంది పార్వతి.

అత్తయ్యకు హామీ యిచ్చినప్రకారం పార్వతి త్రాగుడు మాన్పించగలదా —

త్రాగుడువల్ల నాశనమయ్యే కుటుంబాలకు మోక్షం ఎప్పుడు?

ఆ ముసలితల్లి కోర్కె నెరవేరుతుందా ?—

గయ్యాళి కామాక్షమ్మచేసిన పనులకు పర్యవసానం ?—

స్త్రీ జీవితంలో ఎన్ని అగచాట్లను ఎదుర్కోవాలి ?—

యువతిగా వున్నప్పటి ఉత్సాహం —

భార్యగా వున్నప్పటి బాధ్యతలు —

తల్లిగా వున్నప్పటి ఆందోళన —

మా వెండితెరపై స్త్రీ జీవితం చూడండి

స్త్రీకి జీవితంలో సుఖం ఎప్పుడు ? ఎక్కడ ?

★ పాటలు ★

పాట 1 — పాడినవారు : మాధవపెద్ది, జానకి, రాణి

పార్వతి : నేలేనంటే నాట్యమేదీ ఈ
నాట్యకళే రసహీనమయా
మైమరచేటి నటనలు నాతో
నటియింప లేరూ పరులెవరూ

పుష్ప : యింకొక మారది అనరాదే నీ
టక్కులు నాకడ కొరగాదే
సవాలు రమ్మా ఆటలపోటీ
గెలువగ గలవా వగలాడి

పార్వతి : అట్టె వాగకమ్మా జవరాలా
తలవంపులు పొందగనేల

పుష్ప : అరె ఎందుకమ్మా యింత విసురు
రా చూదము నీదూ పొగరూ
ఆడూ పాడూ అందెలు మ్రోయ
లయ తప్పితివా నగుబాటే

పార్వతి : ఒహోయ్ మావా రావోయ్ మావా
మంచికాలం తీరినదా మామయ్యా యింత
బెంబేలై వురుకులెత్త నేలయ్యా యింక
పరువుగాను బరియిడిసి పోవయ్యా

శంకర్ : చాలునమ్మా యికచాలునమ్మా కళ్ళుతెరిచి
పారజూచి పలుకమ్మా పలువిధములైన
వేషంవేయు నటుడమ్మా అమ్మా
భయముమాని జోడుకూడి ఆడమ్మా
నోరెత్తి బోకరించి కన్నెత్తి బెదరగొట్టి
ముక్కిరిచీ వాగుడేల మానమ్మా అమ్మా మానమ్మా

పార్వతి : నిక్కుల మీ మాటలకి యిక్కడెవరు లొంగరులే
ముక్కుసూటి వాదనలే మెరుగులే

శంకర్ : కాళ్ళతో నాట్యము చేస్తారు అందరూ
చేతులతో నటనమాడ వశమ్మా అమ్మా పలుకమ్మా

పార్వతి : చాలించు వాదము సాగాలీ నాట్యమూ
పొందాలి ఆటలోన విజయమూ ...

పాట 2 పాడినవారు : ఘంటసాల

శంకర్: వింతలోకమయా ఎంత మోసమయా
బలవంతులకే యిదిసొంతమయా
సరిసాటిగ బ్రతుకగ నీరు — పొలిమేఱలు దాటగ నీరు
కలవారల ఆశలు తీరవులే — నిరుపేదల కోర్కెలు సాగవులే
ననుదోచిరి చేసిరి మోసం — యీదోస్తుల నేస్తము వేషం
కనజాలరు దీనులభావనలే—యీసీను ప్రధానము స్వార్థములె.

పాట 3 పాడినవారు : జిక్కి - జానకి

పుష్ప : మనసాగక పాడును తేలి తేలి తీరని ఆశలు మీఱగా
కంటకనలేదు యింటమనలేదు కలవరమే ఏనాడు
పారూ : కమనీయమగూ తొలిప్రాయమున వాల్
కన్నులనిండు కలలభారం
పుష్ప : చిన్నవాడి స్నేహమెంచి సిగ్గుమదినెంచి
పొందలేక అందలేక తానేశోకించు
విరజాజి గని విరహాలుగొని లే
వెన్నెలగాంచి అదేచూచి
పారు : తీయని సంబరాలు తీరేరోజు రాక
రాలిన మల్లెపోలె యింపూ సొంపూ లేక ॥కం॥

పాట 4 పాడినవారు : సుశీల

పారూ : గురిలేని మాట శ్రుతిలేని పాట
యిక మానుమా అనబోకుమా
స్థిరంకాదు దేహం దహించేది లాభం
యిదేమోదమా అదేవాదమా — ఒయ్ ఒయ్ ఒయ్
వృధాపోదు మోసం వినూ నాదు భావం
గతం వీడుమా చెడిపోకుమా ॥గు॥

పాట 5 పాడినవారు : సుశీల

పారూ: చిన్నారి జీవితమే కన్నీటి గాథగునే ఈ
కన్నె మనం సోయగము ఉల్లాసం వృధాయగునా
మా కావ్యము ముగిసేనా అను
రాగము విరిసేనా నా — ఆశలు వృధయేనా ప్రణ
యామృతం కనలేనా ॥మా॥

యిక చీకటి బ్రతుకేనా సుఖ – జ్యోతిని కనలేనా మన
సంబర మింతేనా నా నమ్మిక – కలయేనా
ఎడబాటులె మా పాలా – యిలరాలిన పూబోలే
సుఖ మీయిల కనరాదో – పడుబాధకు దరిలేదో
ఏ మార్గము యిక లేదో ॥మా॥

పాట 6 పాడినవారు : జిక్కి - అప్పారావు

పుష్ప: భావం రైటా మిష్టర్ ఓ – ప్యాషన్ వాలా మిష్టర్ నా
మనసులో వున్నమాట పల్కుతా – బదులు పల్కుమా మిష్టర్
నిత్యా: భావం రైటే పుష్పా నీకు – బదులూ రెడీయే పుష్పా కను
విందైన ప్రియకాంతు ముంగలా – మనసు దాచకే పుష్పా
పుష్ప: తోటలో దొండా తీగుంది – దోరగ పండిన పండుందీ
నిత్యా: అది ఆరగించగా మనసుందీ – అడ్డముగా ముళ్ళ కంచుందీ
పుష్ప: అదునెరిగి నాదు మనసెరిగి నీకు – తీరనివేదన లిక ఎందుకో
నిత్యా: కనపడు ఎల్లెడ నీముఖమే – వినపడు కమ్మని నీ పిలుపే
హద్దుమీఅ బ్రతు కేమౌనోయని
నాలోన నాకే భయమగునే

పుష్ప: జగమే మోహన రాగమయం
మన హృదయాలే అనురాగమయం
నలుగురు నడిచే దారినిపోదాం
మీకు నాకు యికనేల భయం

పాట : 7 పాడినవారు : ఘంటసాల

శంకర్: మనసున వెన్నెలు కాయునుగా
మమతలు పూవులు పూయునుగా
తొలిగే పెడదారి తెలిసే రహదారి
కొరత తీరేనుగా ॥మన॥
అలవి మాలిన ఆశ పెంచీ
బాధలెన్నో సహించీ
ఎదురుచూసే అమ్మమనసు
పొంగి పోయేనుగా
ప్రేమ మీరా తనివి తీరా

చేసేను అమ్మకు పూజా
కనుల జూచి మురిసిపోయి
పరవశించేను పారూ... ॥మనసున॥

పాట : 8 పాడినవారు : ఘంటసాల, సుశీల

పారు : ఉల్లాసం ఒయ్యారం వృథా పోదులే
కోరే సంబ్రమే కూడీ వచ్చెలే
శంకర్ : చెలీ మాటసొంపే దివ్యగానమే
రమణీయమే సమ్మోహనమే
పారూ : అందం ఆనందం యెందు కూరిమే
కనూ విందులై చిందే చూడుమా
కొసరీ కోయిలమ్మ కూసే మావిపై
కలికి లేమదీ తొలీ వలపే
శంకర్ : కులికే సరాగం రాగం పాడవే
అనురాగమే హాయి జీవితం ॥ఉ॥

పాట : 9 పాడినవారు : సుశీల

పారూ : వింతలోకమయ ఎంతశోకమయా
ప్రేమసంపదలే బహుదూరమయా
యిలపంతము వాదముమించె
అనురాగము చివరికిటాయె
కలవారలు పంతము మానరులె
మన ప్రేమల త్రోవలు మారవులె
కలిగింపవ అమ్మకు మోదం
నిడజాలవ నీదు ప్రవాసం
యికతల్లికి కానుక వేదనయా
ఈ అమ్మ విలాపం వినోదములా ॥విం॥

— శుభం —

-: తా రా గ ణ ం :-

ప ద్మి ని	—	శివాజీ గణేశన్.
రా గి ణి	—	టి. ఆర్. రామచంద్రన్
క న్నా ం బ	—	తంగవేలు

మొదలగువారు.

—: టె క్ని షి య న్సు :—

స్క్రిన్ ప్లే	...	శ్రీధర్ (పెళ్లికానుక)
మాటలు	...	సముద్రాల (జూనియర్)
పాటలు	...	సముద్రాల (సీనియర్)
సంగీతం	...	పామర్తి
కెమెరా	...	విన్సెంట్
ఆర్టు	...	గంగ
సౌండ్	...	కె. రామచంద్రన్ (నరసు)
ఎడిటర్	...	ఆర్. హనుమంతరావు
అసిస్టెంట్ డైరెక్టర్	...	ఎస్. పాండురంగారావు
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	...	ఆర్. హరిబాలప్రసాద్
జనరల్ మేనేజర్	...	కె. రాధాకృష్ణ

డైరెక్టర్ : ఆర్. ఎస్. మణి

ప్రొడ్యూసర్ : యు. విశ్వేశ్వరరావు. B. Sc.

పరమేశ్వరీ ఫిలింస్ (ప్రైవేట్) లిమిటెడ్,

గాంధీనగరం :: విజయవాడ-3.

శ్రీ రామకృష్ణా, విజయవాడ-3